## క్లుప్తంగా

### ఈకేవైసీ తప్పనిసరి



మాట్లాడుతున్న ఏఏబీ చైర్మన్

**సూళ్లూరుపేట రూరల్:** రైతులు పీఎం కిసాన్, రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఎం దేవేంద్ర తెలిపారు. సూళ్లూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో శుక్రవారం ఏఏబీ మండల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. వరినారు వేసే సమయం రైతులు విత్తన శుద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అనిత, ఏఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

### వెటర్నరీ పాలిటెక్నిక్‌లో కలశాల ప్రదర్శన



కలశంతో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

**రాపూరు:** ఆజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా బొజ్జనపల్లె సమీపంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం అమృత కలశ యాత్ర, ఖాదీ మహోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇందిర తెలిపారు. బియ్యాన్ని కలశంలో పోసి, కళాశాల ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ ఖాదీ దుస్తులు ధరించలంటూ విద్యార్థులు నినాదాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రావణి, విశాలి, కళాశాల సిబ్బంది గురవయ్య, రమణయ్య, చంద్ర పాల్గొన్నారు.

### నూతన కమిటీ



నూతన కార్యవర్గ సభ్యులు

**గూడూరురూరల్:** పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గూడూరు డివిజన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా సీహెచ్ శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శ్రీనివాసులు, కోశాధికారిగా కాటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాంతీయ కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్నారు. డిప్యూటీ జనరల్ సెక్రటరి రమేష్‌బాబు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలన్నారు.

### ఆక్రమణల తొలగింపు



సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

**ఓజిలి:** మండలంలోని మాచవరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తహసీల్దార్ శివరామసుబ్బయ్య శుక్రవారం తన సిబ్బందితో తొలగించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని మాచవరం సర్వే నంబర్ 207, 226లో సుమారు 60 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఉండగా కొంత మంది ఆ భూములను ఆక్రమించుకుని, పలు రకాల పంటలు సాగు చేసుకుంటున్నారని చెప్పారు. దీనిపై గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పరిశీలించి, ఆక్రమణలను తొలగించి భూముల్లోకి ఎవరు దిగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.

### సూచనలు పాటించాలి



మాట్లాడుతున్న ఏడీ నాగార్జునసాగర్

**వెంకటగిరిరూరల్:** రబీ పంట సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తే నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని ఏడీ నాగార్జునసాగర్ తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులు ఆర్బీకేలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అధికారుల సూచన మేరకు విత్తనాలు, ఎరువులను వినియోగించాలన్నారు. రైతుభరోసా పథకానికి ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏఓ సుజాత, పశువైద్యులు కిషోర్, ఏఎస్ఓ కోటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ధర్మనాయుడు, సభ్యులు కృష్ణారెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

### కండలేరులో 11.635 టీఎంసీలు

**రాపూరు:** కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 11.635 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి 50 కూసెక్కులు, పిన్నెరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 30 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి

**చిల్లకూరు:** రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. ముత్యాలపాడు పంచాయతీలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి రెండు నెలలకు ఒక కార్యక్రమం చేపట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎప్పుడు ప్రజలకు చేరువుగా ఉండేలా చూస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య, ఏఎంసీ చైర్ పర్సన్ ఓ యమునమ్మ, వైస్ చైర్మన్ కే గోవర్ధన్, వైస్ ఎంపీపీ పీ చెంగయ్య, ఎంపీడీఓ నిర్మలాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ హనుమంతయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నకు అండగా నిలవాలి**

**కోట:** ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కోరారు. శుక్రవారం కోటలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, ఎంపీడీఓ భవానీ, డాక్టర్ నాగరాజు, జగదీష్ పాల్గొన్నారు.

**దేశంలోనే సరికొత్త విప్లవం**

**చిట్టమూరు:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో దేశంలోనే సరికొత్త విప్లవం తీసుకువచ్చి ప్రజల వద్దకే వైద్యసేవలు అందేలా చేశారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని మెట్టులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ మండల కన్వీనర్ సీ రాజశేఖరరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఓ మునికృష్ణయ్య, ఎంపీడీఓ షాలెట్, వైద్యులు దుర్గా సౌజన్య పాల్గొన్నారు.



చిట్టమూరు: కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

**అందరికీ సంపూర్ణ ఆరోగ్యం**

**పెళ్లకూరు:** జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని స్థానిక ఎంపీడీఓ సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం బంగారంపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వైద్యులు డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ సుజాత, డాక్టర్ ఉమా, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సందీప్, డాక్టర్ విష్ణుప్రియ, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

**ఉచ్చూరులో..**

**దొరవారిసత్రం:** ఉచ్చూరులో సచివాలయం స్థాయిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి విచ్చేసిన వందలాది రోగులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పలువురికి కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చైతన్య, ఏఓ రఘురామయ్య, డాక్టర్లు పళణి, యామినికృష్ణ, భువనేశ్వరి, సంధ్య, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు కృష్ణయ్య పాల్గొన్నారు.

**పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం**

**రాపూరు:** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పీ దయాకర్‌రెడ్డి అన్నారు. జోరేపల్లెలో గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఎస్ రవీంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, లీలామోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**సామాన్యులకు వరం**

**దక్కిలి:** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వరమని ఎంపీపీ జీ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మాదవయ్యపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు మాధవరెడ్డి, కే శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

**తుమ్మలతలుపూరులో..**

**సైదాపురం:** మండలంలోని తుమ్మలతలుపూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ఆవుల హరిత అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, 172 రకాల మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ శ్రీధర్, శ్రావణి, చరిష్మా, ఏఓ పురుషోత్తం శివకుమార్ పాల్గొన్నారు.

**పేదలకు రక్ష**

**గూడూరురూరల్:** పేద ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారని జెడ్పీటీసీ సభ్యురాలు యామిని అన్నారు. నెర్నూరు సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సురక్ష హెల్త్ కార్డులను అందజేశారు. ఎంపీడీఓ వేంకటేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పెంచల్‌రావు, సర్పంచ్‌లు టి.చిన్నయ్య, ఈ శీనయ్య పాల్గొన్నారు.

**చెలికంపాడులో..**

**వెంకటగిరిరూరల్:** మండలంలోని చెలికంపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామాల్లోని 390 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి పాల్గొని, శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్నను మళ్లీ సీఎం చేయాలన్నారు. అనంతరం 72 మందికి ఆయూష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణమ్మ, వైద్యులు శివకృష్ణ, రెడ్డి ప్రసాద్, సుబ్రమణ్యం, ప్రీతి పాల్గొన్నారు.



గూడూరురూరల్: ఆరోగ్య సురక్ష కార్డు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు యామిని



పెళ్లకూరు: బంగారుపేట శిబిరంలో పాల్గొన్న నేతలు



దక్కిలి: ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ











కోట: కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, సైదాపురం: రోగిని పరీక్షిస్తున్న వైద్యులు, దొరవారిసత్రం: కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్, వెంకటగిరి రూరల్: హెల్త్ కార్డు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తనూజారెడ్డి, రాపూరు: మందులు అందజేస్తున్న నేతలు

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

**గూడూరురూరల్:** నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.43 కోట్లు నిధులు మంజూరు చేసిందని, లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు కోరారు. గూడూరు పట్టణంలోని సొసైటీ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదవాడి సొంతింటి కల నిజం చేస్తూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు. లక్షలాది ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇచ్చిందని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో 140 లే అవుట్‌లలో 5,420 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. గూడూరు అర్బన్‌లో 11 లేఅవుట్‌లలో 5,109 ప్లాట్‌లను 4వేల మందికి ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో గూడూరు ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కే మీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, చిల్లకూరు జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య, నృత్య అకాడమీ డైరెక్టర్ యూ మంజుల, జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నాగులు, టీ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్లు రాఘవరెడ్డి, శ్రీహరి, వై శ్రీనివాసులురెడ్డి, కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

**రాపూరు:** మండలకేంద్రంలో ఉన్న కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ఆదివారం నుంచి 25వ తేదీ వరకు శరన్నరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొల్లు మధుసూదన్‌రావు తెలిపారు. 15వ తేదీ కన్యకాపరమేశ్వరీదేవి అలంకరణ, 16న బాలత్రిపుర సుందరిదేవి, 17న అన్నపూర్ణాదేవి, 18న ప్వాతిదేవి, 19న గాయత్రిదేవి, 20న ధనలక్ష్మిదేవి, 21న సరస్వతిదేవి, 22న దుర్గాదేవి, 23న మహిషాసురమర్దినిదేవి, 24న విజయలక్ష్మీదేవిగా అలంకరిస్తామన్నారు. ఈ నెల 25వ తేదీన కన్యకాపరమేశ్వరీదేవి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు.

**నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు**

**దక్కిలి:** మండలంలోని దేవునివెల్లంపల్లె ఉన్న స్తంభాల గిరీశ్వరయ్యస్వామి ఆలయంలో ఈ నెల15 నుంచి 23వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు.

**ఆలయాలు ముస్తాబు**

**నాయుడుపేటటౌన్:** అమ్మవారి శరన్నవ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేశారు. పట్టణంలోని పోలేరమ్మ, మూకాంబికాదేవి, వాసవీ కన్యాక పరమేశ్వరి దేవి, షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వ స్వామి, భగవతే శ్రీ మల్లికాంభదేవి దుర్గామల్లేశ్వరి దేవి ఆలయాల్లో సోమవారం నుంచి 24 తేదీ వరకు శరన్నవ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## బాల్య వివాహాలు నేరం

**దక్కిలి:** బాల్య వివాహాలను చేయడం చట్టరీత్యా నేరమని కందలవారిపల్లె ఎస్టీకాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళకుమారి పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. డ్రాపౌట్లు లేకుండా చేసేందుకు ప్రభుత్వం జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడితోపాటు నాడు –నేడు పథకంలో పాఠశాలల రూపురేఖలు మార్చిందని చెప్పారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను తల్లిదండ్రలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎం వెంకటరమణమ్మ, ఉపాధ్యాయురాలు రత్నప్రభ పాల్గొన్నారు.



ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులకు అందజేస్తున్న టీచర్

## గుప్త నిధుల కోసం తవ్వకాలు



వివరాలు తెలుసుకుంటున్న వీఆర్వో

**చిల్లకూరు:** నర్రావారిపాళెం సమీపంలో కొంతమంది గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం మేరకు.. నర్రావారిపాళెం అటవీ ప్రాంతంలోని పురాత జక్కాలయ్య ఆలయం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం అక్కడ రాతి విగ్రహాలు మాత్రమే ఉన్నాయి. వీటి కింద గుప్త నిధులు ఉండవచ్చని భావించి గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టారు. ఈ మేరకు వీఆర్వో బాలాజీ ఘటనా స్థలానికి చేరుకుని విగ్రహాలను పరిశీలించారు. ఆపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

## వ్యాను ఢీకొని డ్రైవర్‌కు గాయాలు



**చిల్లకూరు:** మండలంలోని జాతీయ రహదారిపై వరగలి క్రాస్ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. గూడూరు వైపు నుంచి వస్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ వరగలి వైపునకు వెళుతున్న ఆటోను ఢీ కొంది. దీంతో ఆటోడ్రైవర్ ముందున్న మరో వాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ఘటనలో ఆటో ముందు భాగం పూర్తిగా దెబ్బతినడంతో పాటు డ్రైవర్ శశికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

## పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష

**పెళ్లకూరు:** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ సురేష్‌బాబు శుక్రవారం పంచాయతీల అభివృద్ధిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 సచివాలయాల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు.

**చిల్లకూరులో..**

**చిల్లకూరు:** ప్రభుత్వం ద్వారా పంచాయతీలకు అందించే నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ఏ విధంగా అమలు చేయాలనే విషయాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీ మాణిక్యం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించే నిధులతోపాటుగా, స్థానికంగా వచ్చే పన్నులు, పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.

## అన్నదానం

**చిట్టమూరు:** మండలంలోని తాడిమేడు గ్రామదేవత మణికట్లమ్మ ఆలయంలో శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం పురోహితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అంలకరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మైనింగ్ మాఫియాపై కఠిన చర్యలు

**గూడూరురూరల్:** డివిజన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్, క్వార్ట్జ్ తదితర ఖనిజాలను అక్రమంగా తరలించే మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. గూడూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చిరుధాన్యాల సాగుపై దృష్టి



చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

**వెంకటగిరిరూరల్:** రైతులు చిరు ధాన్యాల సాగుపై కూడా దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి గోవిందరాజులు సూచించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతలో భాగంగా కేవీకేలో సాగవుతున్న చిరుధాన్యాల ప్రదర్శన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. వాటిలో పోషక విలువలు అధికంగా ఉంటాయన్నారు. చిరుధాన్యాల ఆహారంతో ప్రజలు ఆరోగ్యకరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు కరుణశ్రీ, రాజీవన, విజయశ్రీ, నాగార్జున రెడ్డి, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

**వెంకటగిరిరూరల్:** పాలకేంద్రం వద్ద ఉన్న 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో డీఈఈ ముని రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లె మండలాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తెలిపారు.

**నాయుడుపేటలో..**

**నాయుడుపేటటౌన్:** నాయుడుపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ సీహెచ్ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## 15వ తేదీలోపు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఏడీ గోపీ నాయక్

**గూడూరురూరల్:** వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకానికి సంబంధించి కొత్తగా పొలం పాసు పుస్తకాలు వచ్చిన రైతులు ఈ నెల 15వ తేదీలోగా రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేసుకుని లబ్ధి పొందాలని ఏడీ గోపీనాయక్ తెలిపారు. గూడూరులోని ఏడీ కార్యాలయంలో శుక్రవారం మండల ఏఏబీ చైర్మన్ డీ కృష్ణారెడ్డి అధ్యక్షతన మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఏడీ గోపీనాయక్ మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని విత్తనాల ఎంపిక, ఆర్బీకే ద్వారా విత్తనాలే, ఎరువుల లభ్యతపై అవగాహన పెంచుకోవాలన్నారు. మండలంలోని రైతులు డ్రోన్‌లు తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఏఓ రమేష్, టెక్నికల్ ఏఓ చెంచురెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరానికి విశేష స్పందన

**వెంకటగిరిరూరల్:** మండలంలోని అమ్మపాళెంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీనివాస సేవా సంస్థ, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ వైద్యశాల సిబ్బంది సంయుక్తంగా క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో వైద్య పరీక్షలు హాజరయ్యారు. 35–65 ఏళ్ల వయసు కలిగిన 88 మంది మహిళలకు వైద్యులు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

## వ్యాధులపై అప్రమత్తత అవసరం

**వెంకటగిరిరూరల్:** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. పట్టణంలోని రాణిపేటలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు ముమ్మరంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు.



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

## మహిళ మెడలో చైన్ అపహరణ

**నాయుడుపేటటౌన్:** పట్టణంలోని ఆర్ముగంనగర్‌లో ఉన్న ఎడ్లూరు విష్ణుప్రియ మెడలోని బంగారు చైన్‌ను గుర్తు తెలియని వ్యక్తి బైక్‌లో లాక్కెళ్లినట్లు బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిట్టమూరు మండలం రాఘవవారిపాళెం పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న విష్ణుప్రియ గురువారం సాయంత్రం పాఠశాల నుంచి బస్టాండ్‌కు వచ్చి అక్కడ నుంచి ఇంటికి నడిచి వస్తుండగా బైక్‌లో ఓ వ్యక్తి వేగంగా వచ్చి ఆమె మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు చైన్ లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**యువకుడిపై కేసు నమోదు**

**నాయుడుపేటటౌన్:** ఈవ్ టీజింగ్ కేసులో ఓ యువకుడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పుదూరు గ్రామానికి చెందిన దక్షణాది చైతన్య అనే యువకుడు మేనకూరు సెజ్ పరిశ్రమకు వెళుతున్న ఓ మహిళ వెంట పడి, ఈవ్ టీజింగ్‌కు పాల్పడేవాడు. ఈ విషయమై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, యువకుడిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.